www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 6 మే 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



90 మందికి ఉచిత వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

నారాయణలంక గ్రామంలో అంగర పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ డి.రత్నకుమారి, డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో శుక్రవారం 90 మందికి వైద్య సేవలు అందజేశారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఫ్యామిలీ డాక్టర్ డి.శిరీష మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, వృద్ధులకు శస్త్ర చికిత్సలు జరిపి, లేవ లేని స్థితిలో ఉన్న వారి ఇంటికి వెళ్లి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నట్లు తెలిపారు.



వైద్యపరీక్షలు చేస్తున్న దృశ్యం

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- రామచంద్రపురం పర్యటనలో చంద్రబాబు
- ప్రతి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
- 24 గంటల్లో ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడంతో వైసిపి ప్రభుత్వం విఫలమైందని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. రెండు రోజులు జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం రామచంద్రాపురం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. రైతుల దయనీయ పరిస్థితిని పరిశీలించేందుకే తాను ఉభయగోదావరి జిల్లాలో పర్యటించాలని ఆయన వివరించారు. రైతులకు గోనె సంచులు కూడా సరఫరా చేయలేని దద్దమ్మ ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని విమర్శించారు. అకాల వర్షాల వల్ల రైతలు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు. సిఎం జగన్ నాలుగేళ్లగా ఎప్పుడూ పంట పొలాలకు పోయి రైతులను పరామర్శించలేదన్నారు అదేవిధంగా మంత్రులు అధికారులు కూడా రైతులను పట్టించుకోవటం లేదనిఆరోపించారు. అక్కర్లేని నిబంధనలతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఎకరా రైతు 53 బస్తాల కంటే ఎక్కువ అమ్మ రాదని, 12 ఎకరాలు పైగా పండిస్తే గోదావరిలో దూకాలా అని ఆయన ఎద్దేవా చేశారు. రామచంద్రపురం లోని మంత్రి వేణు తనను విమర్శించడం తప్ప ప్రజలకు చేసేదేమీ లేదన్నారు. విమర్శిస్తే ఏమి రాదని ప్రజల్లోకి వెళ్లి పని చేయాలని చంద్రబాబు సూచించారు. అదేవిధంగా పలువురు రైతులతో ఆయన నేరుగా మాట్లాడారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు రైతులకు అండగా ఉండాలన్నారు. ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా పనిచేయాలని ఆయన సూచించారు.



రైతులతో మాట్లాడుతున్న చంద్రబాబు

వేగాయమ్మ పేటలో తడిసిన ధాన్యం పరిశీలన

పర్యటనలో భాగంగా మాజీ సిఎం చంద్రబాబు నియోజకవర్గంలోని వేగాయమ్మ పేటలో రైతులు ఆరబెట్టుకున్న ధాన్యం రాశులను, మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించారు ఇక్కడ రైతులతో మాట్లాడారు ఎకరాకు 30 నుంచి 40 బస్తాలు కౌలిచ్చి పంటలు పండిస్తున్నారని తొలకరిలోనే భారీ వర్షాలకు పట నష్టం ఏర్పడిందన్నారు. ఇప్పుడు వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మరింత నష్టం వాటిని ఆయన అన్నారు. గతంలో ఎఫ్‌సిఐ ఫుడ్ కార్పొరేషన్ సివిల్ సప్లై రైస్ మిల్లర్లు కలిసి కొనుగోలు చేసి రైతులను ఆదుకునే వారిన్నారు. ఇప్పుడు గోనె సంచులు కూడా అవినీతి ఏర్పడిందని నిబంధనలను పేరుతో రైతులను ఆత్మహత్యలకు పురిగొల్పుతున్నారని అన్నారు. ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు . ప్రభుత్వం దాల్వా పంటకు ఇన్సూరెన్స్ కూడా కట్టలేదని ఆయన అన్నారు. ఇప్పుడు వెంటనే రైతులకు పంట నష్టం బటన్ నొక్కాలని తడిసిన రంగు మారిన ధాన్యంపై 24 గంటల్లో ప్రకటన చేయాలని లేకుంటే టిడిపి సత్తా చూపిస్తుందని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులకి అండగా ఉండి రైతులకు అన్ని విధాల సహకరించాలని ఆయన సూచించారు. తమ కార్యకర్తలపై పోలీసు వేధింపులు అధికమయ్యాయని తాను అన్ని లెక్కపెట్టుకుంటానని అన్ని లెక్కలు తేలుస్తానని పోలీసులు ఓవరాక్షన్ తగ్గించుకోవాలని ఆయన హితవు పలికారు. ఆయన వెంట నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి సుబ్రమణ్యం, అమలాపురం పార్లమెంట్ పార్టీ నాయకులు గంటి హరీష్ మాధుర్, పార్టీ నాయకులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, పత్తిపాటిపుల్లారావు, జిల్లా నాయకులు జ్యోతుల నెహ్రూ, మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, వనమాడి కొండబాబు, ఆకుల రామకష్ణ, రామచంద్రపురం మండలం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

చంద్రబాబుకు బాహుబలి కాజా బహూకరణ

మండపేట అకాల వర్షాలకు నీట ముని గిన వరి పొలాలను పరిశీలి ంచేందుకు జిల్లా పర్యట నకు విచ్చేసిన చంద్ర బాబుకు తాపే శ్వరం, జెడ్.మేడపాడు గ్రామాల్లో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా సురుచి పిఆర్ఒ వర్మ ఆయనకు బాహుబలి కాజాను అందజేశారు.



కాజా అందజేస్తున్న పిఆర్ఒ వర్మ

తడిచిన ధాన్యం పరిశీలన

ప్రజాశక్తి-యంత్రాంగం

అకాల వర్షాలకు జిల్లాలో తడిసిన ధాన్యాన్ని అధికారులు శుక్రవారం పరిశీలించారు.

అమలాపురం అకాల వర్షాలకు ధాన్యం తడిసి రంగు మారినప్పటికీ ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వ పరంగా కొనుగోలు చేస్తామని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వాడ్రేవుపల్లి గ్రామంలో సాగు క్షేత్రాల్లో ధాన్యపు రాశులను జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం, వ్యవసాయ అధికారి కళ్యాణ్, తహశీల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆరబెట్టిన కల్లాల్లో ఉన్న ధాన్యం రాశులను శనివారం సాయంత్రానికి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. దీనికి అవసరమైన గోనె సంచులు సరఫరా, రవాణా సదుపాయాలు స్థానిక అధికారులు కల్పించి రైతులకు పూర్తిగా సహకరించాలని ఆదేశించారు.

రామచంద్రపురం కె.గంగవరం మండలంలోని నీట మునిగిన పంట పొలాలను ఎన్ఆర్ఈజిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ శుక్రవారం పరిశీలించారు. సుందర పల్లి గ్రామంలో నీటమునిగిన పంట పొలాలు పరిశీలించి, త్వరగా పొలాల్లో నీటిని బయటకు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.శ్రీనివాస రావు, ఎపిఒ గణపతి, పంచాయతీ కార్యదర్శులు ఎన్ఆర్జిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



వాడ్రేవుపల్లిలో తడిసినధాన్యాన్నిపరిశీలిస్తున్న కలెక్టర్, జెసి

ఆలమూరు అకాల వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.ముక్కంటి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని మోదుకూరు, గుమ్మిలేరులలో స్థానిక మండల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ పర్యటన చేశారు. పొలం గట్లపై ఉన్న తడిసిన ధాన్యం రాశుల స్థితిపై రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తడిచి ధాన్యం రంగు మారిన దానిపై రైతులు ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. నష్టం నివేదిక ప్రకారం పరిహారం అందించి ప్రభుత్వం రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకుంటుందని ఆయన తెలిపారు. అలాగే వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. సాధారణంగా తడిచిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు సేకరించి రైతులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఐపి.శెట్టి, ఎఒ లక్ష్మీ లావణ్య, మిల్లర్లు, శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం మండలంలోని కొట్టంగ గ్రామంలో శుక్రవారం ధాన్యపురాశులను కొత్తపేట ఆర్‌డిఒ ముక్కంటి పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన ధాన్యం ఎగుమతులు జరపాలని ఆయన అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో డివిఎస్ అనిల్ కుమార్, ఆర్ఐ భవాని తదితరులు పాల్గొన్నారు.



మోదుకూరులో క్షేత్రస్థాయి పరిశీలనలో ఆర్‌డిఒ ముక్కంటి

అకాల వర్షాలతో రైతులకు తీవ్ర నష్టం

ప్రజాశక్తి-యంత్రాంగం

కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ధాన్యం తడిపోవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. **కపిలేశ్వరపురం** అకాల వర్షాలతో వరి పంటలకు తీవ్రత నష్టం వాటిలిందని రైతుల వాపోతున్నారు. వర్షాలకు ధాన్యం తడిసి రంగు మారడం, మొలకలు రావడం,తో ఆర్థికంగా నష్టపోయామని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. పలుచోట్ల వరి చేలు వర్షాలకు ముంపు నీటిలోనే నానుతున్నాయి. రోడ్ల పక్కన, చేలల్లో వేసిన ధాన్యం రాశులు తడిసిపోవడంతో వాటిని ఆరబెట్టుకునే పని లేకుండా పోయింది. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. **మండపేట** అల్పపీడన ద్రోణి ప్రభావంతో కురుస్తున్న వర్షాలు శుక్రవారం కొనసాగాయి. దీంతో రైతులు మరింత ఆందోళనకు గురవు తున్నారు. మరోవైపు ఇప్పటికే మాసూలు చేసిన ధాన్యం రోడ్ల వెంబడి, కాలువగట్ల పైన, పంట పొలాల్లో కొనేనాధుడు కోసం ఎదురుచూస్తున్నారు. ధాన్యం ఆరబెట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తుండగా ఆకస్మాత్తుగా కురుస్తున్న వర్షాలకు మరల ధాన్యాన్ని బరకాలతో కప్పు పెట్టుకోవాల్సి వస్తుంది.



అంగరలో వర్షం నీటిలో వరిచేలు

బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కొత్తపేట

ప్రమాదవశాత్తూ విందీశీఅవగద్యుత్ షాక్ కు గురై అమలాపురం ఎఎస్ఎల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రామునూతి మెరకకు చెందిన దొంగా రామకష్ణను శుక్రవారం ప్రభుత్వ విప్, కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ. 25 వేలు ఆర్థిక సాయం అందజేశారు.



సాయం అందజేస్తున్న ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి

రైస్ మిల్లు జట్టు కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-మండపేట

పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని రైస్ మిల్ జట్టు కార్మిక సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైస్ మిల్ జట్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైస్ మిల్లుల్లో కార్మిక చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వైసిపి ప్రభుత్వం రైస్ మిల్లు కార్మికులు కూలి రేట్లు పెంచమంటే మౌనం పాటిస్తూ మిల్లు యాజమాన్యాలకు కొమ్ముకాస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో కొప్పిశెట్టి రాంబాబు, జి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం ఎంపిడిఒగా రాంబాబు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ఏలూరు జిల్లా కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ డ్వామా పీడీగా పనిచేసిన డి.రాంబాబు ఐ.పోలవరం మండల అభివృద్ధి అధికారిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ముమ్మిడివరం ఎంపిడిఒ గా పని చేస్తూ ఏలూరు ఇన్‌ఛార్జ్ డ్వామా పీడీగా ఆయన బదిలీ పై వెళ్లారు. ఇప్పటి వరకు ఇన్ ఛార్జ్ గా కొనసాగుతున్న ఎ.లక్ష్మీ రెడ్డి ఎఒగా కొనసాగుతారు. పలువురు మండలశాఖ సిబ్బంది రాంబాబుకు అభినందనలు తెలియజేసినారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా
- వైఎస్ఆర్ కల్యాణమస్తు, షాదీ తోఫా విడుదల

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టింద జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. ప్రతి అమ్మాయి జీవితంలో వివాహం అనేది మధుర మైన ఘట్టమని, అటువంటి వివాహాలన్నీ నిరుపేద తల్లిదండ్రులు గౌరవ ప్రదంగా జరిపించే సామాజిక బాధ్యతను నిర్వర్తించేందుకు వైఎస్ఆర్ కల్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా కార్యక్రమాలు ఆడపిల్లల తల్లిదండ్రుల పాలిట వరంగా నిలు స్తున్నాయని కలెక్టర్ అన్నారు. శుక్రవారం సిఎం జగన్ తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రెండో విడత వైఎస్ఆర్ కల్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా పథకాల నిధులు బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాలో డిబిటి ద్వారా జమ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు అనేక కార్యక్రమాలు ప్రభుత్వం ప్రవేశపెడుతోందన్నారు. యుక్త వయసు వచ్చిన వధువులకు వివాహాలు చేయడానికి వారి తల్లి దండ్రులకు ఆర్థిక చేయూతను అందించడం జరుగు తుందన్నారు అర్హత కలిగిన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 2023 జనవరి నుంచి 2023 మార్చి వరకు రెండో విడతగా 754 జంటలకు రూ.548.55 లక్షలు మేర లబ్ధి చేకూరిందన్నారు. వీటిలో ఎస్‌సి వర్గానికి చెందిన 287 జంటలకు రూ.లక్ష చొప్పున రూ. 287 లక్షలు, ఎస్‌సి కులాంతర వివాహాలు నిర్వహించు కున్న 16 జంటలకు రూ.లక్ష 20 వేల చొప్పున రూ.19.20 లక్షలు, ఎస్‌టి వర్గానికి చెందిన మూడు జంటలకు రూ.లక్ష చొప్పున రూ.3 లక్షలు, ఎస్‌టి కులాంతర వివాహాలు చేసుకున్న ఒక జంటకు రూ.లక్షా ఇరవై వేలు, బిసిలకు చెందిన 408 జంటలకు రూ.50 వేల చొప్పున, రూ.204 లక్షలు, బిసి కులాంతర వివాహాలు చేసుకున్న 15 మంది జంటలకు రూ.75 వేల చొప్పున రూ.11.25 లక్షలు, మైనార్టీ వర్గానికి చెందిన రెండు జంటలకు రూ.లక్ష చొప్పున రూ.2లక్షలు, విభిన్న ప్రతిభావంతులైన 11 వికలాంగ జంటలకు రూ.1,50,000 చొప్పున రూ.16.50 లక్షలు, భవన నిర్మాణ కార్మిక వర్గానికి చెందిన 11 జంట లకు రూ.40 వేల చొప్పున రూ.4.40 లక్షలు మేర లబ్ధి చేకూరిందన్నారు. ఈ మేరకు మెగా చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేశారు అనంతరం జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెం డర్ 2023-24ను ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ చింతా అనురాధ, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయేల్, పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, రాష్ట్ర దశ్యకళల అకాడమీ చైర్మన్ కుడిపూడి సత్య శైలజ హితకారిణి సమాజం అధ్యక్షురాలు కాశీ బాల ముని కుమారి, మున్సిపల్ ఛైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి పి జ్యోతిలక్ష్మి దేవి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి టి.వెంకటేశ్వర్లు, డిఐ పిఆర్ఒ కె. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** విలసవిల్లి సచివాలయంలో శుక్రవారం కల్యాణమస్తు పథకంలో మంజూరైన నీతుపూడి అపర్ణ, బుడితి ఐశ్వర్య లకు రూ.లక్ష, నల్లా మాధవి కి రూ.50 వేలు పత్రాలను సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి అందజేశారు



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్, ఎంపీ, ప్రజాప్రతినిధులు

కంపోస్ట్ యార్డు సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-మండపేట

పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కంపోస్టు యార్డు స్థల సమస్యను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి అన్నారు. శుక్రవారం కంపోస్టు యార్డును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్తను డంపింగ్ చేసేందుకు తెల్లవారు జామున డంపింగ్ యార్డుకు వెళుతున్న కార్మికులకు మధ్యాహ్నం 12 గంటలు అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం ఉదయం అల్పాహారం కార్మికులు చేయడం లేదన్నారు. తక్షణం జెసిబి పెట్టి డంపింగ్ యార్డు సరిచేయలన్నారు. 3 రోజుల నుంచి తిండి లేక ఇబ్బందులు పడుతున్నారు. డంపింగ్ యార్డులో చెత్త కొండలా పేరుకుపోయి రోడ్డు మీదకు వచ్చిందని దీంతో చెత్తను యార్డుపైకి తీసుకెళ్లడం కార్మికులకు కష్టంగా మారిందన్నారు. స్థల సమస్యను పరిష్కరించకుంటే కార్మికులతో కలిసి ఆందోళన చేపడతామన్నారు. ఈ యార్డ్ రోడ్డు వెంట వెళ్లే వారు ముక్కు మూసుకుంటుండగా సుమారు 12 గంటల పాటు కార్మికులు ఇక్కడే పనిచేస్తుండడం దారుణమన్నారు. వర్షాకాలం అయితే ఈ పరిస్థితి మరింత అధ్వానంగా ఉంటుందన్నారు. ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టి రామ్ కుమార్ కు డంపింగ్ యార్డ్ సమస్యను వివరించారు. జెసిబితో చెత్తను సరి చేస్తామని ఆయన హామీ అన్నారు.



కంపోస్ట్ యార్డ్ ను పరిశీలిస్తున్న కృష్ణవేణి

ఇకెవైసి వివరాలు నమోదుచేయాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఆయుష్మాన్ భారత్ నందు మిగిలిన ఇకెవైసి వివరాలను త్వరితగతిన కంప్యూటర్లో నమోదుచేయాలని ఎంపిడిఒ నాతి బుజ్జి సిబ్బందిని ఆదేశించారు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయము నందు పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు, డిజిటల్ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎఎన్‌యంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ నందు మిగిలిన ఉన్న ఇకెవైసి వివరాలు నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. హౌసింగ్ ఇకెవైసిలో పెండింగ్ ఉన్న సచివాలయాలు పూర్తి చేయాలని అన్నారు.



క్యాంప్ ను ప్రారంభిస్తున్న అశోక్ ప్రతాప్

గెయిల్ ఆధ్వర్యంలో పియుసి క్యాంప్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

తాటిపాక గెయిల్ ఇండియా లిమిటెడ్ చీఫ్ మేనేజర్ రాంబాబు కురగంటి ఆధ్వర్యంలో శుక్రవారం కామనగరువు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్ద ఆయిల్ అండ్ గ్యాస్ సంరక్షణ ఉత్సవాలు 2023 లో భాగంగా ఉచిత పి యు సి(కాలుష్య నియంత్రణ) క్యాంపు నిర్వహించారు. జిల్లా రవాణా శాఖ అధికారి అశోక్ ప్రతాప్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిటిఒ మాట్లాడుతూ ఉచిత పియుసి క్యాంప్ నిర్వహించినందుకు గెయిల్ వారిని అభినందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. గెయిల్ అధికారి రాంబాబు మాట్లాడుతూ ఇంధన పరిరక్షణ, నెట్ జీరో ప్రాముఖ్యతను గురించి వివరించారు. కార్యక్రమంలో అమలాపురం రూరల్ సిఐ వీరబాబు, తహశీల్దార్ శ్రీ పల్లవి, డిపిఎస్ డైరెక్టర్ మనువిహార్, గెయిల్ అధికారులు సుధీర్, రామకష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని శిక్షించాలని డిమాండ్

ప్రజాశక్తి -కొత్తపేట

పంచాయతీ కార్మికుని పట్ల అమానుషంగా ప్రవర్తించి దాడి చేసి గాయపరిచిన వారిని కఠినంగా శిక్షించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ గుంజా మదన్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ అవిడి గ్రామ పంచాయతీ కార్మికునిగా పనిచేస్తున్న తండ్రి దువ్వా చంద్రశేఖర్ అనారోగ్యం కారణంగా కొంతకాలం అతను స్థానంలో పనిచేస్తున్న తన కొడుకు దువ్వా ప్రవీణ్ పనిచేస్తున్నాడు. అయితే జీతాలు రావడం లేదని కుటుంబం ఇబ్బందులు పడుతుందని అన్న కారణంగా కార్మికునిపై స్థానిక సర్పంచ్ రెడ్డి చంటి, అతని కుమారుడు సుభాష్ దువ్వా ప్రవీణ్ పై దారుణంగా ప్రవర్తించి దాడి చేయడం అమానుషమన్నారు. ఈ ఘటనలో సర్పంచ్ రెడ్డి చంటి పై అతను కుమారుడు సుభాష్ ల పై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మదన్ డిమాండ్ చేశారు. అవిడి లో జరిగిన సంఘటన పై వాస్తవాలను పక్కన పెట్టి దళితులను స్వార్థ రాజకీయాలకు వాడుకోవడం టిడిపికి అలవాటుగా మారిందని వైసిపి నాయకులు విమర్శించారు.

కార్టూ'నిజం'



వచ్చే ఎన్నికల్లో కూడా ఈ కాలనీల్లాగే అవుతుందేమో మన పరిస్థితి..!!

ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా

ప్రజాశక్తి-ఐ.పోలవరం

నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి రాబోయే 30 ఏళ్ల వరకూ ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు అంది స్తామని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. కొమరగిరి గ్రామ పంచాయితీ పరిధిలో పెన్మెత్స మెరక గ్రామంలో జలజీవన్ పథకం ద్వార అక్టోబర్ 2021లో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఆర్ డబ్ల్యూఎస్ డిఇ ఎం.స్వామి పర్యవేక్షణలో 200వందల కుటుంబాలకు 60వేల లీటర్ల సామర్థంతో రూ.72లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ట్యాంక్ ను రూ. 53లక్షలతో వాటర్ షంపును సర్పంచ్ వరసాల విజయ చాముండేశ్వరి ఆధ్వర్యంలో ఎం పి పి మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు సమక్షంలో ఎంఎల్ఎ సతీష్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ముందుగా స్థలదాత పెన్మెత్స సత్యనారాయణరాజు దంపతులను ఎంఎల్ఎ అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ పథకం ద్వార రూ.90కోట్లు, ఒఎన్‌జిసి నిధులు నుంచి రూ.32 కోట్లు తీసుకువచ్చామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పిన్నమరాజు సత్యనారాయణరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కుడిపూడి శివన్నారాయణ, వై సి పి మండల కన్వీనర్ పిన్నమరాజు వెంకట పతిరాజు తదితరులు పాల్గొన్నారు.



వాటర్‌ట్యాంక్ ప్రారంభించిన ఎంఎల్ఎ సతీష్

అంబేద్కర్ ఆశయసాధనకు కృషి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. ఉప్పలగుప్తం పంచాయితీ మధురపేట లో రాంజీనగర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం మంత్రి విశ్వరూప్ ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి మంత్రి విశ్వరూప్, ఎంఎల్‌సిలు పండుల రవీంద్రబాబు, బొమ్మి ఇజ్రాయేల్, సర్పంచ్ కడిమి చిన్నవరాజు, జెడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు, ఎంపిటిసి సభ్యులు తాళ్ళ లక్ష్మీనరసాయమ్మ, శెట్టిబత్తుల రాజబాబు, పుణ్యమంతుల రజిని దళిత నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం నిర్వహించారు.



సభ లో మాట్లాడుతున్న మంత్రి విశ్వరూప్

పేరూరు సర్పంచ్‌కు సన్మానం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

మహిళ స్నేహ పూర్వక అవార్డు అందుకున్న అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామ సర్పంచ్ దాసరి అరుణ డేవిడ్ ను శుక్రవారం పేరూరులో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు ఆమెను పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం లో రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి, కామనగరువు సర్పంచ్, సర్పంచుల సమైక్య అధ్యక్షురాలు నక్కా అరుణ కుమారి, ఎంపిడిఒ కెవి.ప్రసాద్, రాజులపూడి ఆనంద్, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు గాంధీ

ప్రజాశక్తి-కొత్తపేట

మహాత్మా గాంధీ మార్గం ఆదర్శనీయమని ఎంపిపి మార్గాన గంగాధర్ అన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా గాంధీ పలివెల గ్రామాన్ని సందర్శించి 94 సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా బాల బాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను శుక్రవారం అందజేశారు. తొలుత మహాత్మాగాంధీ తదితర నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేశారు.

నియామక పత్రం అందజేత

ప్రజాశక్తి-మండపేట

వెలగతోడులో అంగన్‌వాడీ కేంద్రం హెల్పర్ గా నియమితులైన సుంకర వీర సుధా లావణ్య కు శుక్రవారం స్థానిక విజయలక్ష్మి నగర్ ఎంఎల్‌సి క్యాంపు కార్యాలయంలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జిఎన్.సత్యవేణి, గ్రామ నాయకులు ముక్కపాటి కోటేశ్వరరావు పాల్గొ న్నారు.

మండల కేంద్రానికి పాఠ్యపుస్తకాలు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

మండలానికి సంబంధించి 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మొదటి విడతగా 13,384 పాఠ్య పుస్తకాలు విడుదలైనట్లు ఎంఇఒ కె.తాతారావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరానికి 30,261 పాఠ్య పుస్తకాలు రావలసి ఉండగా 13,384 పాఠ్యపుస్తకాలు విడుదలయ్యాయన్నారు.

నేరాలు ఘోరాలు

రెండు లారీలు ఢీ

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం జడ్.రాగంపేట వాటర్ ట్యాంక్ సెంటర్‌లో జాతీయ రహదారిపై డివైడర్ వద్ద రోడ్డు దాటుతున్న లారీని అదే సమయంలో జగ్గంపేట వైపు నుంచి వస్తున్న కంటైనర్ లారీ వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో ముందు లారీ వెనుక భాగం నుజ్జు అయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు దీనిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు

విద్యుదాఘాతంతో మహిళ మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు గ్రామపంచాయతీ మాధవరాయుడిపేటకు చెందిన మందపల్లి వీరమ్మ(65) విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. ఇంటి వద్ద బోరింగ్ కొడుతుండగా విద్యుత్ మోటార్ వైరు తగలడంతో విద్యుదాఘాతానికి గురైందని స్థానికులు తెలిపారు. ఆమె భర్త గతంలోనే మరణించాడని తెలిపారు. అయితే ఈ ఘటనపై తమకు ఎటువంటి సమాచారం అందలేదని విఆర్‌ఒ వీరబాబు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో టిడిపి నాయకుడు బాబి మృతి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

రాజానగరం జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని మెర్లపాలేనికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు మెర్ల బాబి మృతి చెందాడు. ఆయన మృతి పట్ల మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాబి మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. గ్రామాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు.

11లోగా ఇకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి - అనపర్తి

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు, ఉద్యోగులు ఈ నెల 11వ తేదీలోగా ఇకెవైసిని తప్పనిసరిగా చేయించుకోవాలని అనపర్తి ఉపఖజానా అధికారి దాక్షాయణి ఒక ప్రక టనలో తెలిపారు. ఆధార్ నెంబరుతో లింక్ అయిన ఫోన్‌నెంబరు వెంట తీసుకొస్తే తమ కార్యాలయంలో ఇకెవైసి చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

అన్నదాతలను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి -అనపర్తి

వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ ఛైర్మన్, ఎమ్‌డి వీరపాండ్యన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వర్షాల వల్ల అన్నదాతలు పడుతున్న కష్టాల్ని వీరపాండ్యన్‌కు ఎంఎల్ఎ వివరించారు. నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నియోజకర్గ పరిధిలో చేతికొచ్చిన పంట దక్కకుండా పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. వారికి అండగా నిలిచేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. బొండాలు రకం ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన వీరపాండ్యన్ అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా జెసిని ఆదేశించారని ఎంఎల్ఎ సత్తి సూర్యనారాయణరెడ్డి తెలిపారు.

పొలమూరులో ఘనంగా మదనగోపాలస్వామి కల్యాణం

ప్రజాశక్తి -అనపర్తి

మండలంలోని పొలమూరు రుక్మిణి సత్య భామ సమేత మదనగోపాల స్వామి కల్యాణం ఘనంగా జరిగింది. ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వమించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను గరుడ వాహనంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జడ్‌పిటిసి సత్తి గీతావరలక్ష్మి, ఉప సర్పంచి సత్తి సూరారెడ్డి, వ్యాపార వేత్తలు సత్తి బ్రహ్మారెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో ఇబ్బందులు

ప్రజాశక్తి -అనపర్తి

వర్షాలతో అనపర్తి మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు రహదారులు ఎత్తుగా ఉండడం, వాటికి ఆనుకుని ఉన్న లింకు రోడ్లు పల్లంగా ఉండడంతో అవి వర్షపు నీటితో నిండిపోయాయి. దీనికి తోడు డ్రెయినేజీల్లో మురగునీరు వర్షపునీటితో కలిసి రోడ్లపైకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీటిలో వీధులన్నీ కంపుగొడుతున్నాయి. ఎప్పుడు ఏ వ్యాధిసోకుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మహేంద్రవాడ, కొప్పవరం తదితర గ్రామాల్లో ఈ పరిస్థితి నెలకొంది.

అల్లుకున్న నిర్లక్ష్యం



పెద్దాపురం : స్థానిక 18 వ వార్డు పరిధి పరదేశమ్మ కాలనీ గౌరీ కోనేరు చెరువు గట్టు వీధిలో విద్యుత్ స్తంభాన్ని లతలు అల్లుకు పోతున్నాయి. విద్యుత్తు స్తంభం పైన విద్యుత్ సరఫరాకు సంబంధించిన విద్యుత్ వైర్లకు సైతం ఈ లతలు అల్లుకుపోయాయి. వీటి ద్వారా విద్యుత్తు ప్రసరణ జరిగితే ప్రమాదాల సంభవిస్తాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురుస్తున్నందున అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

మత్స్యకార సదస్సు వాయిదా

యు.కొత్తపల్లి : ఫిషింగ్ హార్బర్‌లో ఈనెల 6న జరగాల్సిన మత్స్యకార సదస్సును వాయిదా వేశామని వైసిపి మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్ శుక్రవారం తెలిపారు. మంత్రులు సిదిరి అప్పలరాజు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, పొన్నాడ సతీష్ తదితరులు రావాల్సి ఉన్న కొన్ని కారణాలవల్ల మత్స్యకార సదస్సు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు

అవిడి సర్పంచ్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



సర్పంచ్ దాడిలో తీవ్రంగా గాయపడిన సుభాష్

పంచాయతీకార్మికునిపై దాడి అమానుషం

సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-అమలాపురం

కొత్తపేట మండలం అవిడి పంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న దువ్వా ప్రవీణ్‌పై సర్పంచ్ రెడ్డి చంటి, అతని కుమారుడు సుభాష్ దాడి అమానుషమని, వెంటనే వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ అవిడి పంచాయతీలో దువ్వా చంద్రశేఖర్ పారిశుధ్యకార్మికునిగా పనిచేస్తున్నాడు. కొంత కాలంగా ఆయన అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో చంద్రశేఖర్ కుమారుడు దువ్వా ప్రవీణ్ పనికి వెళ్తున్నాడు. పనిచేస్తున్నా వేతనం ఇవ్వకపోవడంతో ప్రవీణ్ సర్పంచ్‌ను వేడుకొన్నాడు. దీంతో ఆగ్రహానికి గురైన సర్పంచ్ రెడ్డి చంటి, అతని కుమారుడు సుభాష్ కలిసి కార్మికులు ప్రవీణ్‌పై దాడికి దిగారు. ప్రాణం పోయేటట్టు దాడి చేశారు. వేతనాలు ఇవ్వమని వేడుకుంటే ప్రాణం పోయేటట్టు కొడతారా? అని ఆయన ప్రశ్నించారు. కార్మికుల పట్ల, దళితులు పట్ల అతి క్రూరంగా వ్యవహరించిన సర్పంచ్, అతని కుమారునిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించి ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాడి పంచాయతీ కార్యదర్శి సమయంలోనే జరిగిందన్నారు. కావునా అతనిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

'ఉపాధి'కి కేంద్రం తూట్లు



ఉపాధి కూలీలతో దైవవాణి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఉపాధి హామీ చట్టానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి.దైవవాణి అన్నారు. శుక్రవారం ఆమె నల్లమిల్లి, వేమవరం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో భారీ కోత విధించిందన్నారు. బడ్జెట్‌లో 20 శాతానికిపైగా గత బకాయిలు చెల్లించడానికే ఖర్చు అవుతుందన్నారు. 100 రోజుల పని కల్పించేందుకు రూ.2.72 లక్షల కోట్లు అవసరమవుతాయన్నారు. వేతన జాబితాలను ఎస్‌సి, ఎస్‌టి, ఇతరులు అనే కేటగిరీలుగా విభజించడం వల్ల పలు చిక్కులు వస్తాయన్నారు. ఇది కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు దిగుతుందన్నారు. మోదీ ప్రభుత్వం పేదల కోసం కాకుండా ధనికులు, కార్పొరేట్‌ల ప్రయోజనాల కోసం పనిచేస్తుందని దీనికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పనిదినాలను 200 రోజులకు పెంచాలని, పనికోరే వారందరికీ పని కల్పించాలనీ, రోజుకు రూ. 600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట పి.ఆనందరావు, సంఘం సభ్యులు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



చక్రస్నానంలో పాల్గొన్న ఇఒ, పురోహితులు

ఘనంగా సత్యదేవుని చక్రస్నానం

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం సత్యనారాయణస్వామి కళ్యాణోత్సవాల్లో భాగంగా 6వ రోజైన శుక్రవారం శ్రీచక్రస్నానం, వసంత ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పంపా తీరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వమించారు. అనంతరం దేవస్థానం ఇఒ చంద్రశేఖర్ ఆజాద్, సహాయ కమిషనర్ రమేష్‌బాబు, పాలకమండలి సభ్యులు పేరూరి బదరీ నారాయణలతో పాటు అర్చకులు, పురోహితులు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నూతన వస్త్రాలను ధరింప చేసి వసంతోదకాన్ని స్వామి, అమ్మవార్ల పైన, భక్తులపైన చల్లి ప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం వసంతోత్సవాన్ని నిర్వహించారు. ముత్తైదువులకు దంపతి తాంబూలాలు అందజేశారు. తదుపరి స్వామి,అమ్మవార్లతో కలిసి అర్చకులు, పురోహితులు ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు ఒకరిపైఒకరు రంగులు జల్లుకుంటూ వసంతోత్సవం నిర్వహించారు.

వైసిపి నేతల దాడులు దారుణం

ప్రజాశక్తి-కొత్తపేట

అవిడి పంచాయతీ పారిశుధ్య కార్మికుడు దువ్వ ప్రవీణ్‌పై వైసిపి నేతల దాడి దారుణమని టిడిపి మండల అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాస్ అన్నారు. దాడి బాధితులను ఆయన పరామర్శించారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ వేతనాలు ఇవ్వాలని అడిగినందుకు వైసిపి సర్పంచ్ రెడ్డి వెంకటరామసుబ్రహ్మణ్యం, అతని కుమారుడు, వైసిపి గ్రామ అధ్యక్షుడు సుభాష్ దాడికి దిగడం అమానవీయమన్నారు. ఇది వైసిపి నేతల దాడుల సంస్కృతికి నిదర్శనమన్నారు. బధితునికి మెరుగైన వైద్యం అందించాలి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, దాడికి దిగినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట అవిడి మాజీ సర్పంచ్ రెడ్డి తాతాజీ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బూసి భాస్కరరావు, కార్యదర్శి కుంచే సుధీర్‌బాబు, ఎంపిటిసి సభ్యులు చిత్రపు ఆనందబాబు తదితరులున్నారు.

రైతుకు అన్యాయం : కామన

ప్రజాశక్తి - మండపేట

రైతే ఈదేశానికి వెన్నెముఖ అని అందరూ చెబుతో మరో పక్క రైతుకు అన్యాయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల అభిమానం, గౌరవం ఉంటే తక్షణమే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లు రైతుల నుంచి ఎలాంటి నగదు తీసుకోకుండా, తరుగు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. జిల్లా రైస్ మిల్లర్లు అధ్యక్షులు, స్థానిక ఎంఎల్ఎ కలిసి రైతుల సమస్యలను పరిశీలించి మిల్లర్లతో మాట్లాడాన్నారు. ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరారు. ట్రాక్టర్ల తొట్టెలకు రిజిస్ట్రేషన్ నెంబరు లేక పోయినా అనుమతి ఇవ్వాలని కోరారు.

తడిసిన, రంగు మారిన ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

వర్షాలకు తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి తెలిపారు. ధాన్యం తేమ శాతం 17 కంటే ఎక్కువ ఉంటే కిలో చొప్పున తగ్గించి కొనుగోలు చేస్తామన్నారు. మండలంలో వర్షాలకు ముందే 95శాతం కోతలు పూర్తయ్యాయన్నారు. మండలంలోని ఎర్రవరం, సి.రాయవరం గ్రామాల్లో కొంత మేర ధాన్యం తడిసిందన్నారు. తడిసిన ధాన్యంపై 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు మండలంలో 96 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతు భరోసా కేంద్రాల కొనుగోలు చేశామన్నారు. ఆమె వెంట ఎంపిఇఒ దాడిశెట్టి దివ్య, రైతులు ఉన్నారు.

'ఆదిరెడ్డి' కస్టడీ పిటిషన్ కొట్టివేత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

టిడిపి నేతలు ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి శ్రీనివాస్‌ల ఐదు రోజుల కస్టడీ కోరుతూ సిఐడి పోలీసులు జిల్లా కోర్టులో వేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి గందం సునీత కొట్టేశారు. నిందితులు తమ విచారణకు సహకరించలేదని, వాస్తవాలు చెప్పలేదని, ఈ కేసులో భారీ మొత్తంలో సొమ్ము పక్కదారి పట్టిందని, ఈ కేసుకు సంబంధించిన అనేక అంశాలపై రాబట్టాల్సి ఉందని ఈ మేరకు ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను ఐదు రోజుల పాటు పోలీసు కస్టడికి ఇవ్వాలని సిఐటియు పోలీసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. నిందితుల తరుపున సీనియర్ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు వాదించారు. పోలీసు కస్టడీ పిటిషన్‌లో విచారణ దేనిపై జరుపుతారో స్పష్టత లేదన్నారు. క్రిమినల్ రూల్స్ ఆఫ్ ప్రాక్టీస్ రూల్ 26 ప్రకారం స్పష్టత లేకుండా ఈ వేసిన ఇటువంటి పిటిషన్లను అనుమతించ కూడదన్నారు. అంతేకాకుండా నిందితుల కంపెనీలో ఉన్న అన్ని డ్యాక్యుమెంట్లను వివిధ విచారణ సంస్థలు స్వాధీనం చేసుకున్నాయన్నారు. ఇప్పుడు నిందితులను విచారించినంత మాత్రన్న ఎటువంటి కొత్త అంశాలు వెలుగు చూసే అవకాశం లేదన్నారు. ఇరువిరి వాదనలు విన్న అనంతరం సిఐడి పోలీసులు వేసిన పిటిషన్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి కొట్టేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

కులమతాలకు అతీతంగా 'ఖిద్మత్' సేవలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కులమతాలకతీతంగా కాకినాడ ఖిద్మత్ కమిటీ సేవలు అందిస్తుందని కమిటీ అధ్యక్షులు చిష్టి, కార్యదర్శి హుస్సేన్ తెలిపారు. ఈనెల 6న భైరవపాలెంలో వివాహం చేసుకోబతున్నా కాకినాడ జగన్నాథపురం గోలీల పేటకు చెందిన ఆది లక్ష్మి అనే యువతికి బీరువా, మొదటి వస్త్రాని వారు అందించారు. తల్లి తండ్రులు లేని కారణంగా స్థానికులు ఆమెకు అండగా నిలిచి వివాహం చేస్తున్నారు. ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకురాగా ఈ సాయం అందించామని చిష్టి తలెఇపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అజ్జు, హసన్ షరీఫ్, నౌషాద్, కమిటీ సభ్యులు ఖాజా, ఏహ్తిషాముదల్ హాఖ్, హుస్సేన్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు

8 నుంచి వేసవి విజ్ఞాన శిబిరాలు

ప్రజాశక్తి - కాకినాడ

పౌర గ్రంథాలయ శాఖ ఆదేశాలకు అనుగుణంగా తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని అన్ని శాఖా గ్రంథాలయాల్లో ఈ నెల 8 నుంచి జూన్ 6వరకూ వేసవి విజ్ఞాన శిబిరాలను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం జెసి ఎస్.ఇలక్కియ, అధికారులతో కలిసి కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో నిర్వహించే వేసవి విజ్ఞాన శిబిరాల్లో విద్యార్థులు పాల్గొని శిక్షణ పొంది విజ్ఞానవంతులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వివిఎన్ఎస్‌వి.ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ ఎల్.వెంకటేశ్వరరావు, లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు, సిబ్బంది డి.రవికుమార్, సాయివెంకట్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిబిరాన్ని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శాఖా గ్రంథాలయంలో ఈనెల 8నుంచి జూన్ 11వరకూ జరిగే వేసి విజ్ఞాన శిబిరాన్ని వినియోగించుకోవాలని గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు విద్యార్థులకు సూచించారు. పాఠశాలల పిల్లలను ఈ శిబిరాలకు పంపాలని కోరుతూ ఆయన శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, ఎంఇఒ సిహెచ్‌వి.సత్యనారాయణలను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకూ ఈ తరగతలు ఉంటాయన్నారు.కథలు వినడం, పుస్తకాలు చదివించడం, చదివిన పుస్తకాలపై సమీక్ష, పెయింటింగు, నృత్యం, స్పోకెన్ ఇంగ్లీష్, పేపర్ క్రాఫ్ట్, సంగీతం వంటి అంశాలపై పిల్లలకు శిక్షణ ఇస్తారన్నారు.

సామర్లకోటలో ప్రత్యేకాధికారి పర్యటన

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న జగనన్నకు చెబుదాం, భారీ వర్షాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ జిల్లాకు నియమించిన ప్రత్యేక అధికారి రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్, రహదారులు, భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న, జెసి ఇలాక్కియా వ్యవసాయ, రెవెన్యూ, పౌరసరఫరాల తదితర శాఖల అధికారులతో కలిసి శుక్రవారం రాత్రి సామర్లకోట మండలంలో పర్యటించారు. ఉండూరులో ఉన్న దేవి రైస్ మిల్లును తనిఖీ చేసి రైతు భరోసా కేంద్రాల ద్వారా తరలించిన ధాన్యం నిల్వల వివరాలను ప్రత్యేక అధికారిఅడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. ఆర్‌బికెల ద్వారాధాన్యం కొనుగోలు ప్రక్రియ, తేమ శాతం, ట్రాన్స్ పోర్ట్, హమాలీల ఛార్జీలు, ఆర్‌బికె మరియూ రైస్ మిల్లుల అనుసంధానం, సేకరించిన మొత్తం ధాన్యం వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ బృందంలో వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్ కుమార్, పౌరసరఫరాల శాఖ డిఎం డి.పుష్పమణి, ఎడిఎ జివి.పద్మశ్రీ, సామర్లకోట ధాన్యం కొనుగోలు ప్రత్యేక అధికారి పి.వసంత మాధవి, తహశీల్దార్ ఎస్ఎల్ఎన్.కుమారి ఇతర అధికారులు ఉన్నారు.

'నాడు - నేడు' పనుల పరిశీలన

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో జరుగుతున్న ఫేజ్-2 'నాడు-నేడు' పనులను కాకినాడ డివిజన్ ఉప విద్యా శాఖ అధికారి ఆర్‌జె.డానియేల్ రాజు శుక్రవారం పరిశీలించారు. హెచ్‌ఎం తోటకూర సాయి రామకృష్ణ ద్వారా పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. స్లాబ్ పనులు పూర్తి చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల, జిటి వెల్ఫేర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. జూన్ 12 నాటికి పనులు పూర్తి అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. జడ్‌పి బాలికల ఉన్నతపాఠశాలలో పాఠ్య పుస్తకాల స్టాక్ పాయింట్‌ను ఎంఇఒ వై.శివరామకృష్ణయ్యతో కలిసి పరిశీలించారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకుంటామని డివైఇఒ, ఆర్‌జెడి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తోటకూర సాయి రామకృష్ణ, యు.మీనామాధురి, సిఆర్‌పి శ్రీనివాస్, వార్డ్ సెక్రటరీ ఒదూరి స్వామిశ్రీనివాస్, వి.రాజు తదితరులు పాల్గొన్నారు.



పాఠ్యపుస్తకాల స్టాక్ పాయింట్‌ను పరిశీలిస్తున్న డానియేల్

మాదకద్రవ్యాల హబ్‌గా ఎపి : బండారు

ప్రజాశక్తి - ఆలమూరు


మాదకద్రవ్యాల హబ్‌గా ఎపి తయారైందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. ప్రతిరోజు కొన్ని లక్షల టన్నుల గంజాయి రాష్ట్రం గుండా రవాణా అవుతుందన్నారు. వైసిపి హయాంలో గంజాయి రవాణా పెరిగిపోయిందన్నారు. తాజాగా మన్యంలోని ముంచంగిపట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో లక్ష్మీపురం వద్ద మే 1న 840 కిలోల గంజాయిని పట్టుకున్నారన్నారు. ఎన్‌సిబి వార్షిక నివేదిక ప్రకారం గంజాయి రవాణాలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందన్నారు. 2021లో 7.5 లక్షల కిలోల గంజాయిని అధికారులు సీజ్ చేస్తే దానిలో రెండు లక్షల కిలోలకు పైగా గంజాయి రాష్ట్రంలోనే పట్టుబడిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట నేతలు మెర్ల గోపాలస్వామి, సతీష్, ఇ.సత్తిబాబు, రాయుడు సుధాకర్, ఆకుల రామకృష్ణ, కార్యకర్తలు తదితరులున్నారు.

7న థాయ్ బాక్సింగ్ పోటీలు

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెం సిఆర్‌సి ఆధ్వర్యంలో ఈ నెల 7న రాష్ట్ర స్థాయి ముయి థాయ్ బాక్సింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ కమిటీ సభ్యులు టి.వెంకటలక్ష్మి, సిహెచ్.నాగరాజు, టి.కిరణ్‌కుమార్. తెలిపారు. ఈ పోటీలు జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ విభాగాల్లో జరుగుతాయన్నారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తున్న సిఆర్‌సి ప్రెసిడెంట్ తాడి నాగమోహన్‌రెడ్డి, సెక్రటరీ కర్రి అశోక్‌రెడ్డి, కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ టి.అబ్బులు, ఎ.శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు



నివాళులర్పిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి, కమిషనర్ ద్విజ్ గోయల్, సిఐ షణ్ముగం

రమణయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రథమ ప్రాంతీయ పరిపాలనాధికారి దడాల రమణయ్య వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జెండా స్తంభం వద్ద నున్న ఆయన విగ్రహానికి ఆర్ఒఎ ఆర్ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్, సీఐ షణ్ముగంలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చెల్లి గోపీనాథ్, నల్లా సూర్యప్రకాష్ రావు,రమణయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన

స్థానిక పడవలరేవు వీధిలో వేంచేసి ఉన్న శ్రీలలితా దేవి ఆలయంలో అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాన్ని కమిటీ సభ్యులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు చేశారు. ముమ్మిడి సత్యానందం దంపతలు లక్ష కుంకు మార్చన పూజను నిర్వహించారు. కార్యక్రమానికి యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

జూన్ 4న కానిస్టేబుల్ వ్రాత పరీక్ష

పుదుచ్చేరి పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా గత మార్చి నెలలో నిర్వహించిన శారీరక దారుఢ్య పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకం కోసం జూన్ 4న (ఆదివారం) పుదుచ్చేరిలో రాత పరీక్ష నిర్వ హించనున్నట్లు ప్రభుత్వ అండర్ సెక్రటరీ ఎం.కన్నన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి హాల్ టికెట్ల డౌన్లోడ్, పరీక్షా వేదికలు మొదలైన వివరాలు త్వరలో వెల్లడిస్తామని పేర్కొన్నారు.



అవార్డు గ్రహీతలకు సత్కారం

పుదుచ్చేరి ప్రభుత్వం ఇచ్చిన ఎంతో ప్రతిష్టాత్మక కలైమామణి అవార్డులను అందుకున్న యానానికి చెందిన నలుగురిని భారతీయ దళిత సాహిత్య అకాడమీ, స్ఫూర్తి సాహితీ సమైక్య సంయుక్తంగా సత్కరించారు. శుక్రవారం స్థానిక సమగ్ర శిక్ష సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ కార్యక్రమం జరిగింది. నిర్వాహకులు పొనుగుమట్ల విష్ణుమూర్తి, దాట్ల దేవాదానంరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎఒ మునిస్వామి హాజరయ్యారు. అవార్డు గ్రహీతలు డాక్టర్ వరుగు భాస్కర్‌రెడ్డి, కోరుకొండ ప్రసాద్‌రావు, గ్రంధి సత్యనారాయణమూర్తి, ముమ్మిడి శ్రీవీరనాగప్రసాద్‌లను సత్కరించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఈ అవార్డులు రావడం యానాం ప్రాంతానికి గర్వకారణమన్నారు. వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్ఎఒ నామాడి అప్పారావు, కమిడి ప్రభాకర్‌రావు, సత్యనారాయణమూర్తి, కెవివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నైటింగేల్‌కు ఘన నివాళి

ఫ్లోరెన్స్ నైటింగేల్‌కు నర్సింగ్ విద్యార్థులు కొవ్వుత్తులతో నివాళులర్పించారు. మదర్ థెరీసా పోస్ట్ గ్రాడ్యుయేట్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ కళాశాలలో నర్సింగ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఆర్‌కె ఆర్ట్స్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ కనకాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎఒ ఆర్.మునిస్వామి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతాయన్నారు. అనంతరం విద్యార్థులతో వృత్తిపరమైన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వరుగు భాస్కర్‌రెడ్డి, విజయలక్ష్మి, వేలంగి సత్యశ్రీ, అమీర్, దుర్గేశ్వరి, పద్మ, ధనలక్ష్మి, బాపిరాజు, ప్రభుత్వ ఆసుపత్రి సీనియర్ నర్సులు, నర్సింగ్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మార్క్స్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - సామర్లకోట

తత్వవేత్త, ఆర్థిక వేత్త మార్క్స్ 205వ జయంతి సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో నివాళులిర్పంచారు. స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పాల్గొని మాట్లాడారు. మానవాళి ఉన్నంత కాలం మార్క్స్ సిద్ధాంతం బతికే ఉంటుందన్నారు. సమాజం సోషలిజం వైపు అభివృద్ధి చెందాలంటే పోరాటాలే శరణ్యమన్నారు. ప్రతి ఒక్కరూ మార్క్స్ రచనలను అధ్యయనం చేసి సమాజ పురోగబివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సత్యనారాయణ, రామదాసు, రమణ, అర్జున్‌రావు పాల్గొన్నారు.